క్లుప్తంగా

బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నిక

కమలాపూర్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు కత్తి రమేశ్ తెలిపారు. గౌరవ సలహాదారులుగా పోరండ్ల రమేశ్, అర్వపెల్లి సామ్రాజ్యం, మౌటం కుమారస్వామి, సంగని సాంబయ్య, జక్కుల సదయ్య, ఉపాధ్యక్షులుగా శివరాత్రి తిరుపతి, కంది రాంబాబు, బండి రాకేష్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర కర్ణాకర్, కార్యదర్శులుగా మామిడిశెట్టి శేఖర్, జక్కుల రమేష్, బాస్పాటి వీరేశం, సహాయ కార్యదర్శులుగా మామిడాల అశోక్, ధర్మల ప్రతాప్, ప్రచార కార్యదర్శిగా అట్ల చదర్‌సింగ్ యాదవ్, కోశాధికారిగా పోతరవేని రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

అర్హుల ఎంపికలో అవకతవకలు

ఆత్మకూరు : ప్రజాపాలన పథకాల దరఖాస్తుల ప్రక్రియ తోపాటు అర్హుల ఎంపికలో అవకతవకలు జరిగాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆత్మీయ భరోసా అర్హుల ఎంపికను తిరిగి చేపట్టాలని ఉపాధి కూలీలు కోరారు. మండలంలోని గుడెప్పాడ్‌లో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఈజీఎస్ ఏపీఓ రాజిరెడ్డిని తమ పేర్లు ఎంపిక ఎందుకు చేయలేదని కూలీలు ప్రశ్నించారు. విచారణ చేసి అందరికీ పథకాలు అందేలా చేస్తామని ఎంపీడీఓ తెలిపారు.

సన్మానం

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర మినిమం వేజేస్ బోర్డు అడ్వైజరీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్‌ను మండల కేంద్రంలోని రజక సంఘం నాయకులు ఆదివారం శాలువాతో సన్మానించారు. రజక సంఘం నాయకులు మాట్లాడుతూ శాయంపేటకు చెందిన చంద్రప్రకాష్‌ను మినిమం వేజేస్ బోర్డు అడ్వైజరీ మెంబర్‌గా నియమించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, రవీందర్, బాసని వెంకటపతి, పసునూటి రమేష్, బూర కుమారస్వామి, రజక సంఘ నాయకులు సాంబయ్య, రమేష్,రవి, సాంబయ్య, మొగిలి, రాజు, సదానందం, అఖిల్ అరవింద్ పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



వేలేరు : ప్రతి మానవుడు తాను చేసిన కర్మ ప్రతిఫలాన్ని తప్పక అనుభవిస్తాడని త్రైత సిద్ధాతం-ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎర్రబెల్లిలో ప్రబోద సేవా సమితి సభ్యులు భగవద్గీత గురించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విషయాన్ని శాస్త్రీయంగా తెలుసుకోవడానికి భగవంతుడు అందించిన ఏకైక జ్ఞానమార్గం భగవద్గీత అని అన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయికుమార్, రామస్వామి, శ్రీదేవి, గోపి, ప్రియాంక, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకుల సంబురాలు



కమలాపూర్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం పై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు ఆదివారం కమలాపూర్‌లో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో ఛానాసంచా కాల్చి మిఠాయిలు పంపిపెట్టారు. అనంతరం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, నాయకులు అంకిల్ల రాజు, చిలువేరు సంపత్, రవీందర్, ప్రసాద్, రాజ్‌కుమార్, రమేశ్, సాంబయ్య, రమేష్, కొంరయ్య, శ్రీనివాస్, రామస్వామి, శోభన్, అయిలయ్య, సాగర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్



వెంకట్‌రెడ్డి

పరకాల: పరకాల మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ఆదివారం నుంచి ప్రత్యేక పాలన ప్రారంభమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ ప్రత్యేక అధికారిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డిని నియామకం చేస్తు కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక అధికారి బాధ్యతలను సోమవారం స్వీకరించనున్నట్లు సమాచారం.

శాయంపేట : పోలీస్‌స్టేషన్‌లో జెండావిష్కరిస్తున్న సీఐ రంజిత్‌రావు



వేలేరు : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కోమి



దామెర : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి





పరకాల : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



ధర్మసాగర్ : జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ సదానందం, తదితరులు

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పరకాల, దామెర, ఆత్మకూరు, కమలాపూర్, నడికూడ, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, శాయంపేట, ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు మండలాల్లోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రాల్లో అధికారులు, నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు వాడవాడలా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలు ఆలపించారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, మాజీ ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, స్వచ్ఛంద, కుల సంఘాల ప్రతినిధులు, ఆటో యూనియన్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. - సాక్షి, నెట్‌వర్క్



ఎల్కతుర్తి : సహకార సంఘంలో జెండాకు వందనం చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్, పాలకవర్గ సభ్యులు



కమలాపూర్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న సీఐ హరికృష్ణ



ఆత్మకూరు : జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి



పరకాల : మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జెండాకు వందనం చేస్తున్న కమిషనర్ సుష్మా



ఐనవోలు : మల్లన్న ఆలయంలో జెండాకు వందనం చేస్తున్న ఈఓ నాగేశ్వర్‌రావు



నడికూడ : జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ నాగరాజు, సిబ్బంది, విద్యార్థులు

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ధర్మసాగర్ : రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ప్రతీ నిరుపేద ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని క్యాతంపల్లిలో ఆదివారం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్కరికి కూడా రేషన్‌కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. దొరగారికి మనుసులో ఏది ఉంటే అది ప్రజల మీద రుద్దేవారని ఆరోపించారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు, రాష్ట్రంలో మొదటి విడతగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నట్లు, రాబోయే నాలుగేళ్లలో ఇళ్లు మంజూరు చేసి రాష్ట్రంలో మొత్తం 20 లక్షల ఇండ్లు కట్టించాలనే నిర్ణయం తీసుకున్నామని ప్రకటించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజ లు 30 ఏళ్లుగా తనను ఆదరిస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధికి రూ. 750 కోట్ల నిధులు మంజూరు చేసుకున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. క్యాతంపల్లిలో 751 మంది లద్దిదారులకు ఇందిరమ్మ భరోసా, 43 మందికి ఆత్మీయ భరోసా, 207 మందికి రేషన్ కార్డులు, 355 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చారని అన్నారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి రూ.6 వేల కోట్లు కేటాయించారని అన్నారు. కార్యక్రమంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య, జేసీ వెంకట్‌రెడ్డి, ఆర్‌డీఓ రాథోడ్ రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ మురళిధర్‌రెడ్డి, తహసీల్దార్ సదానందం, ఎంపీడీఓ అనిల్ కుమార్, మాజీ ప్రతి నిధులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

కుల, మత, రాజకీయాలకు అతీతంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కమలాపూర్ ఏఎంసీ చైర్ పర్సన్ ఝాన్సీరాణి, అన్నారు. పరకాల, ఆత్మ కూరు, దామెర, నడికూడ, కమలాపూర్, శాయంపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఆదివారం ప్రజాపాలన పథకాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని లేదా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమాల్లో ఆర్డీ ఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి, నెట్‌వర్క్



ఆత్మకూరు : లబ్ధిదారులకు ఉత్తర్వులు అందజేస్తున్న పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



శాయంపేట : ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



కమలాపూర్ : లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఝాన్సీరాణి, అధికారులు



వేలేరు: సమావేశంలో మాట్లాడుతున్న జంగా రాఘవ రెడ్డి

క్రైం కార్నర్

ఆటోను ఢీ కొట్టిన లారీ.. ఆటో డ్రైవర్‌కు గాయాలు



గాయపడిన చిర్ర రాజు

ఐనవోలు : మామునూరు శివారులో నలుగురి మృతికి కారణమైన భారీ ట్రైలర్ ట్రక్ ముందుగా మండలంలోని పంథిని శివారులో ఓ ఆటోను ఢీ కొట్టింది. స్థానిక ఎస్సై శ్రీనివాస్, స్థానికుల క థనం ప్రకారం.. మండలంలోని కక్కిరాలపల్లికి చెందిన ఆటోడ్రైవర్ చిర్ర రాజు కక్కిరాలపల్లి నుంచి ఎరువుల బస్తాల లోడుతో పంథినికి చెందిన రైతుకు తీసుకెళ్తున్న క్రమంలో పంథిని బ్రిడ్జిపై నుంచి వెళ్తుండగా వైజాగ్ నుంచి వరంగల్ వైపు ఇనుప స్తంభాల లోడుతో అతివేగంగా వెనుక నుంచి ఢీ కొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. దీంతో ఆటో బోల్తాపడి ఎరువుల బస్తాలు చెల్లాచెదురుగా పడడంతో పాటు చిర్ర రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన రాజును వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

యువతి అదృశ్యం

కమలాపూర్ : మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి (18) ఈ నెల 25న అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. ఆమె కోసం కుటుంబ సభ్యులు తెలిసిన వారు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. ములుగు జిల్లా మల్లంపల్లి మండలానికి చెందిన ఆలకుంట రాజేష్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ యువతి తల్లి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఎల్కతుర్తి: గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన మండల కేంద్రంలోని హనుమకొండ-కరీంనగర్ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జగం స్వరూప(54) బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యం నిమిత్తం ఆదివారం ఉదయం నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. దీంతో తీవ్ర గాయాలపాలైన స్వరూప అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఎల్కతుర్తి : వివాహం కావడం లేదని మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఈనెల 24న గడ్డిమందు తాగి అపస్మారక స్థితిలోకి జారుకున్నాడు. చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ఆదివారం ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. హసన్‌పర్తి మండలం సీతంపేటకు చెందిన బొక్క సుమన్(32) కూలీ పని చేస్తూ వ్యవసాయం పనులకు వెళ్తున్నాడు. కాగా సుమన్‌కు పెళ్లి కావడం లేదని కొద్ది రోజులుగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై 24న శుక్రవారం రాత్రి మండలంలోని తిమ్మాపూర్ శివారులోని తన వ్యవసాయ బావివద్ద గడ్డిమందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన వ్యవసాయ బావి వద్దకు వెళ్లిచూడగా అపస్మారక స్థితిలో ఉన్న సుమన్‌ను వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థిపై తోటి విద్యార్థుల దాడి

దామెర : విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేసి గాయపర్చిన ఘటన మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలోని తెలంగాణ బాలుర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం చోటుచేసుకుంది. పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిపై అదే తరగతికి చెందిన ఆరుగురు విద్యార్థులు మూడు రోజుల క్రితం దాడి చేసి గాయపర్చారు. ఈ విషయం సదరు విద్యార్థి ఎవరికీ చెప్పలేదు. ఇదిలా ఉండగా మరోమారు ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం మరోమారు దాడి చేయడంతో సదరు విద్యార్థికి గాయాలయ్యాయి. అనంతరం ప్రిన్సిపాల్ సమ్మయ్య విద్యార్థి తల్లిదండ్రులను పిలిచి వైద్యచికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా పూర్తిస్థాయిలో విచారించి దాడిచేసిన విద్యార్థులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌ల పంపిణీ



విద్యార్థికి టై బెల్ట్‌లను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం వెంకటేశ్వర రావు, దాతలు

శాయంపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన సామల వీరేశం, దిడ్డి సాంబయ్యల జ్ఞాపకార్థం వారి కుమారులు మత్స్యగిరి స్వామి ఆలయ చైర్మన్ సామల భిక్షపతి, దిడ్డి రమేష్‌లు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా టై, బెల్ట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు దాతలు టై, బెల్ట్‌లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీలత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ లోకలబోయిన అనురాధ, మామిడి తిరుపతమ్మ, బాసని సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమిటీ సభ్యులకు టీ షర్టుల పంపిణీ

శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తిలోని 100 మంది గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు మండల స్పెషల్ ఆఫీసర్ జయంతి, ఎంపీడీఓ ఫణిచంద్రలు కమిటీ సభ్యులకు టీ షర్టుల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వారు గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామాభివృద్ధి కోసం రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను విజన్ డాక్యుమెంట్‌లో చూపించడం సంతోషకరమని తెలిపారు. అనంతరం సామాజిక సేవలో మొదటి కార్యక్రమం టిఫిన్ సెంటర్‌ను నడుపుతున్న ముక్కెర మంజులకు గ్రామ అభివృద్ధి కమిటీ తరపున రూ. 1000లు అధికారుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ జయంతిని, ఎంపీడీఓను వారు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ కన్వీనర్, కో కన్వీనర్, సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

'ప్రశ్నిస్తే దిష్టిబొమ్మ దహనం చేస్తారా'

దామెర : పరకాల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రశ్నిస్తే మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తారా అని కాంగ్రెస్ నాయకులపై బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము మండిపడ్డారు. మండలకేంద్రంలో ఆదివారం ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేసి మట్లాడుతూ పథకాలను అమలు చేయాలని ధర్మారెడ్డి ప్రశ్నిస్తే ఆయన దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదని అన్నారు. అభివృద్ధి అంటే మాజీ ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ధ్వంసం చేయడం సరికాదన్నారు. పోలీసుల పహారా మధ్య గ్రామసభలు నిర్వహించి గొప్పలు చెప్పుకోవడం కాదని హితవు పలికారు. ధర్మారెడ్డి సవాల్ స్వీకరించి పరకాల అంబేడ్కర్ సెంటర్ వద్దకు చర్చకు రావాలని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, మాజీ ఎంపీటీసీ కృపాకర్ రెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, శంకర్, రాజు, సంపత్, కృష్ణమూర్తి, రఘుపతిరెడ్డి, రమేష్, ప్రసాద్, రాకేష్, సంపత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాము

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



పరకాల : రాజ్యాంగాన్ని అందించిన మహానేత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల సీఎస్ఐ కాలనీలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, కుడా చైర్మన్ ఇనుగా వెంకట్రామిరెడ్డి, మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

కమలాపూర్: మండలంలోని కానిపర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. విజేతలతో పాటు పాఠశాలలోని విద్యార్థులందరికీ రూ.5 వేల విలువ గల బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధా న కార్యదర్శి నరెడ్ల సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్య, సహాయ కార్యదర్శి కన్నెబోయిన అశోక్, కోశాధికారి జనగాని రాంమోహన్ పాల్గొన్నారు.

అవార్డులు అందుకున్న విద్యార్థులు

శాయంపేట : జాతీయ రహదారి భద్రతా మాసం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నిర్వహించిన జిల్లాస్థాయి వక్తృత్వ పోటీలో స్థానిక సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచనలో మొదటి బహుమతి లక్ష్మిప్రసన్న, సహస్రలు గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ రజని తెలిపారు.